క్లుప్తంగా

ఇంటి స్థలాలు కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని హన్మాపురంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు ఏశాల అశోక్ శనివారం భువన గిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. హన్మాపురం గ్రామంలో 76 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభి లాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, మండల కౌన్సిల్ సభ్యులు కోట శంకర్, పట్టణ సహాయ కార్యద ర్శి చింతల మల్లేశం, సివిల్ సప్లయ్ హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనారాయణస్వామికి లక్ష పుష్పార్చన

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ తడక లతావెం కటేశం, తడక గౌరీశంకర్, సూరెపల్లి రమేశ్, దుర్గాదాస్ దంపతులు పలు రకాల పుష్పాలను శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయం నుంచి ప్రదర్శనగా తీసుకువచ్చి అర్చన చేశారు. కార్య క్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, మోటె మహేశ్, సుధీర్ పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

భువనగిరి రూరల్: మండలంలోని అనంతారం , తాజ్‌పూర్ గ్రామాల్లో నర్సరీలు, సంపద వనాలను ఎంపీడీఓ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. వేసవి దృష్ట్యా మొక్కలు ఎండి పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తాగు నీటి సమస్యపై గ్రామ సభలను నిర్వహించి వివరాలు సేకరించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, నర్సింగ్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, గుండ్లపల్లి సుగునాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా సుభాష్

ఆలేరురూరల్: ఆలేరు పట్టణానికి చెందిన బం దెల సుభాష్ బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌లు శనివారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఊట్కురి అశోక్ గౌడ్, శివకుమార్, కాదూరి అచ్చయ్య కామిటి కారి కృష్ణ, దశరథ, ఐడియా శ్రీను, గంగేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

మోటకొండూర్: బీజేపీ మండల ప్రధాన కార్య దర్శిగా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన ఆలేటి నాగరాజు నియామకమ య్యారు. ఈమేరకు శనివారం పార్టీ మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్ ఆయనకు నియా మక పత్రం అందజేశారు.

మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాములు

రాజాపేట: తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజాపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మన్నె రాములు నియామకమయ్యారు. శనివారం ఘట్కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావులు నియామకపత్రం అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా రాంజీనాయక్

రాజాపేట: భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా ముడావత్ రాంజీ నాయక్ చౌహాన్ నియామక మయ్యారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆదివాసీ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ తన నియా మకాన్ని ప్రకటించినట్లు శనివారం ఆయన తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

రాజాపేట: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్ష తన నిర్వహించిన మండల సర్వ సభ్యసమా వేశం సాదాసీదాగా జరిగింది. ఆయా శాఖల అధికారులు తమ నివేదికలు సమర్పించారు. సమావేశానికి మండల విద్యాధికారి హాజరు కాకపోగా.. ప్రతినిధి ఆలస్యంగా రావడంపై ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు ప్రశ్నించారు. మం డలంలో నీటి ఎద్దడిని నివారించాలని పాలక వర్గ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువ చ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

బీబీనగర్: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఎల్‌ఓలు బాధ్యతాయుతంగా పని చేయా లని తహసీల్దార్ శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిం చిన బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

- రోడ్డు విస్తరణలో తొలగించని విద్యుత్ స్తంభాలు
- వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

రామన్నపేట: రామన్నపేట పట్టణంలో రోడ్డు విస్తర ణ చేసి, రోడ్డును ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందు లు పడుతున్నారు. చిట్యాల- భువనగిరి రోడ్డును సిరిపురం చౌరస్తా నుంచి పాత ఆర్‌అండ్‌బీ కార్యా లయం వరకు 50ఫీట్ల వెడల్పుతో విస్తరించారు. మధ్యలో రెండు మీటర్ల వెడల్పుతో డివైడర్‌కు ఇరు వైపులా 7 మీటర్ల వెడల్పుతో బీటీ వేశారు. రోడ్డు వెంట ఇరువైపుల గల విద్యుత్‌లైన్లను తొలగించి కొత్తలైన్ ఏర్పాటు చేసేందుకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు రూ.94 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. స్తంభాల స్థానంలో అధికారులు 14 టవ ర్లను ప్రతిపాదించారు. అయితే నిధులు సరిపోక పోవడంతో మంజూరైన నిధుల మేరకే అధికారు లు వలిగొండ, ఇంద్రపాలనగరం, లక్ష్మాపురం, వేములకొండ సబ్‌స్టేషన్లకు వెళ్లే 33కేవీ లైన్‌జోలికి వెళ్లకుండా 11కేవీ, ఎల్‌టీలైన్‌ను మాత్రమే షిఫ్ట్ చేశారు. రోడ్డు విస్తరించినంత మేర 33కేవీ లైన్‌కు సంబంధించిన స్తంభాలు రోడ్డును ఆనుకొని ఉన్నాయి. కట్టకోత మిషన్‌వద్ద క్రాసింగ్ కోసం ఏర్పాటు చేసిన స్తంభం రోడ్డుపైనే ఉంది. అదే ప్రదేశంలో ట్రాన్స్‌ఫార్మర్ కూడా రోడ్డుకు ఆను కొనే ఉంది. వాహనాలు ఓవర్‌టేక్ చేసే సమయం లో అదుపుతప్పి స్తంభాలను ఢీకొట్టి ప్రమా దాలకు గురయ్యే అవకాశం ఉన్నందున అదనం గా నిధులు మంజూరు చేసి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి టవర్లను నిర్మిం చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



రోడ్డును ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభం

స్తంభాలను తొలగించాలి



మెయిన్‌రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. డివైడర్, స్తం భాల మధ్య రోడ్డు ఇరు కుగా ఉంది. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి. టవ ర్‌లను ఏర్పాటుచేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

– ఊట్కూరి నర్సింహ, రామన్నపేట

ప్రతిపాదనలు పంపించాం

మెయిన్ రోడ్డు వెంట గల విద్యుత్ లైన్‌ను షిఫ్ట్ చేసేందుకు 14 టవర్‌లకు ప్రతిపాదించాం. పైన 33కేవీ, మధ్యలో 11కేవీ, కింద ఎల్‌టీ లైన్ ఉండే విధంగా ఎస్టిమేట్ రూపొందిం చాం. సరిపడా నిధులు మంజూరు కాలేదు. అందుబాటులో ఉన్న నిధులతో 11కేవీ, ఎల్‌టీ లైన్‌ను మార్చాం. సమస్యను ఉన్న తాధికారులకు దృష్టికి తీసుకువెళ్తాం.

– నర్సింహ, ట్రాన్స్‌కో సహాయ ఇంజనీరు, రామన్నపేట

నష్ట పరిహారం చెల్లించాలి



ఎండిన వరిపొలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

భువనగిరి రూరల్: వరి పంట నష్టపోయిన రైతు లకు తక్షణమే రూ.40 వేలు నష్టపరిహారం చెల్లిం చాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీరు రాజేందర్‌రెడ్డి అన్నారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో శనివారం భువనగిరి ఆలేరు నియోజకవర్గం లోని మోటకొండూరు మండలాల్లో ఎండిపోయిన వరిపొలాలను ఆయన సందర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ రైతుబం ధు, రైతు కూలీలకు రూ.15 వేలు అందించాలని, వరి క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెం శివకుమార్, ఉపాధ్యక్షుడు జెన్నప ల్లి శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, నాగు వినోద్ కుమార్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, చీరిక సురేష్‌రెడ్డి, తండా కృష్ణగౌడ్, పాండు రంగారెడ్డి పాల్గొన్నారు.

ఎండిన వరి పొలాల సందర్శన

మోటకొండూర్: రైతులకు పంట నష్టపరిహారం అం దించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శనివారం మోటకొండూర్ మండల కేం ద్రంలోని మేడికుంటపల్లి గ్రామంలో నీళ్ల లేక వరి పంటలు ఎండిపోయిన పొలాలను ఆయన సంద ర్శించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేసం శివకు మార్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మం డల అధ్యక్షులు తదితరులున్నారు.

'ప్రశ్నిస్తే బదిలీ చేశారు'

యాదగిరిగుట్ట రూరల్: ప్రశ్నిస్తే బదిలీ చేశారని యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో నల్లగొండ మదర్ డెయిరీ చిల్లింగ్ సెంటర్‌లో రూట్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న కానుగు రాజీవ్ గౌడ్ ఆరోపించాడు. శనివారం వంగపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వంగపల్లి గ్రామంలోని చిల్లింగ్ సెంటర్ పరిధిలో 23 గ్రామాల నుంచి పాలు రావడం జరుగుతుందని, ప్రతీ సొసై టీకి 5 పాయింట్ల చొప్పున ఫ్యాట్ కట్ చేస్తున్నారని, ఎందుకు తక్కువగా ఫ్యాట్ వేస్తున్నారని మేనే జర్‌ను, స్థానిక మదర్ డెయిరీ డైరెక్టర్‌ను ప్రశ్నించి నందుకు కక్ష్యపూరితంగా తనను వేరే చోటకు బదిలీ చేశారని తెలిపాడు. తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఎండీ కృష్ణను కోరాడు. ఈ విషయంపై మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివెల రంగారెడ్డి మాట్లాడుతూ తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు. భువ నగిరి చిల్లింగ్ సెంటర్‌లో రూట్ సూపర్‌వైజర్‌లు అవసరమున్నందున అతడిని అక్కడికి పంపిం చామని తెలిపారు.

బీజేపీ దాడులను ఖండించాలి



మాట్లాడుతున్న బొల్లు యాదగిరి

మోత్కూరు: దేశంలో ప్రతిపక్షాలే లక్ష్యంగా బీజేపీ చేస్తున్న దాడులను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని ప్రతిపక్ష పార్టీలు ముక్త కంఠంతో ఖండిం చాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాద గిరి అన్నారు. శనివారం ఆయన మోత్కూరులో విలే కరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు జరు గుతున్న తరుణంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రతిపక్షాలను బల హీన పరిచేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని విమర్శించారు. స్వచ్ఛందంగా పని చేసే సంస్థలైన ఈడీ, ఐటీ, సీబీఐలను తన సొంత ప్రయోజనాలకు వాడుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిం దన్నారు. మరోపక్క ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సం బంధించిన బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బ తీయాలని చూస్తోందని ఆరోపించారు. సమా వేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంక టనర్సు, మెతుకు అంజయ్య తదితరులున్నారు.

కరెంట్ కోతలు పెరిగిపోతున్నాయి

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వేసవిలో కరెంటు కోత లు పెరిగిపోతున్నాయని, విద్యుత్ అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు సం బంధిత అధికారులను నిలదీశారు. సాధువెల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవనం అద్దె ఇంట్లో ఉండ డంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ దృ ష్టికి తీసుకురాగా.. శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తామని ఎంపీపీ చీర శ్రీశైలం తెలిపారు. వర్షా కాలంలో చెరువులను పునరుద్ధరించాలని ఉపా ధిహామీ అధికారులకు సూచించారు. అదేవిధంగా కరెంటు సమస్యలు లేకుండా చూడాలని ఎంపీపీ తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అను రాధ, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఆయా శాఖల అధికారులు డీటీ నర్సింహారావు, ఏపీఎం సుధాకర్, ఏపీఓ నారాయణ, ఎంపీటీసీలు, కొక్కలకొండ అరుణ, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చీర శ్రీశైలం

పార్లమెంట్ నియోజకవర్గ స్థానాన్ని కైవసం చేసుకోవాలి

చౌటుప్పల్: వచ్చే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆలె చిరంజీవి అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్ కమిటీలను మున్సిపల్ కమిటీ అధ్య క్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు. 47వ బూత్ అధ్యక్షుడిగా కడ్తాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చీకూరి సాయిరాం, 52వ బూత్‌కు అధ్యక్షుడిగా సిలివేరు సురేష్, ప్రధాన కార్యదర్శిగా బడేటి వెంకటేశం, 36వ బూత్ అధ్యక్షు డిగా వంగాల రమాకాంత్, 42వ బూత్‌కు అన్నె మోని రాజేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వెంక టేశం, మొగులయ్య, జనార్దన్, ప్రభాకర్, శివకుమా ర్, లక్ష్మణ్, రాజశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

భువనగిరి రూరల్: మండలంలోని గౌసనగర్ గ్రామం మీదుగా వెళ్లే బస్సు సర్వీస్‌ను పునరుద్ధరిం చాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పాక వెంకటేశ్ యాదవ్ కోరారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వలిగొండ మండల కేంద్రం నుంచి దాసిరెడ్డిగూడెం, రెడ్లరేపాక, కంచనపల్లి, గౌసనగర్, ఎర్రంబెల్లి, తుక్కాపురం గ్రామాల మీదుగా భువన గిరికి ఆరు గంటలకు చేరుకుంటుందని, మధ్యా హ్నం, రాత్రి నడిచే ఈ బస్సును కరోనా సమయం లో నిలిపివేశారని తెలిపారు. కార్యక్రమంలో గౌసన గర్ గ్రామశాఖ అధ్యక్షుడు గడసందుల కృష్ణ, గడ సందుల పాండు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఇంగ్లిష్ ఫెయిర్

బీబీనగర్: మండల కేంద్రంలోని శ్రీసాయి సంతోష్ హైస్కూల్‌లో శనివారం ఇంగ్లిష్ ఫెయిర్ నిర్వహిం చారు. హైదరాబాద్ సీఎఫ్ఈఎల్ ద్వారా ఫెయిర్ ప్రారంభించగా హైస్కూల్‌కు చెందిన 120 మంది విద్యార్థులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ అచ్చయ్యగౌడ్, చైర్మన్ సంతోష, వైస్ ప్రిన్సిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

భువనగిరి క్రైం: మండలంలోని ముత్తిరెడ్డిగూడేనికి చెందిన భూమయ్య పట్టణంలోని వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా అతనిని పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద 20 90 ఎంఎల్ బాటిళ్లు, 10 క్వాటర్లు, 12 బీర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

వెల్లంకి వాసికి డాక్టరేట్



నకిరేకంటి అశోక్

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి అశోక్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకు న్నారు. రాజనీతి శాస్త్రంలో 'తెలంగాణ రాజకీయాల్లో దివ్యాంగుల భాగస్వా మ్యం అధ్యయనం' అనే అంశంపై రాజనీతిశాస్త్రం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జాడి ముసలయ్య పర్యవేక్ష ణలో ఆయన పరిశోధన గ్రంథం సమర్పించారు.

బీజేపీలో చేరిక



పార్టీ కండువా కప్పుతున్న వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం: చిమిర్యాల మాజీ సర్పం చ్ గడ్డం స్వామి, అల్లందేవిచెర్వు గ్రామ మాజీ వార్డు మెంబర్ గుండు రాజుతో పాటు పలువురు నాయకులు శనివారం సంస్థాన్ నారాయణపురంలో బీజేపీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్‌లు వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

భువనగిరిటౌన్: పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్య క్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చైతన్య విద్యాలయ చైర్మన్ చంద్రయ్య మృతి

భువనగిరి క్రైం: పట్టణంలోని చైతన్య హైస్కూల్ చైర్మన్ తాడూరి చంద్రయ్య(75) గుండెపోటుతో శనివారం మృతిచెందారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంబీఏ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ట్రస్మా రాష్ట్ర అధ్య క్షుడు కందాల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటే శ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరథలు నివాళులర్పిం చారు. ట్రస్మా చైర్మన్ పగిడాల దేవేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మెరుగు మధు, దేదిప్య రంగన్న, స్థానిక కౌన్సిలర్ హేమలత జగన్ తదితరులున్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

వలిగొండ: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ తాయని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వ ర్యంలో వలిగొండ మండలంలోని ఆరూర్‌లో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సంద ర్భంగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీ లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సాయి కుమార్, దేవేందర్, యాదయ్య పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దాం



భువనగిరి: నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరిటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి, జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర సమర యోధుల ఆశయాలను సాధిద్దామన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయ కుడు లక్ష్మయ్య, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యుడు శంకర్, విద్యార్థి యువజన నాయకులు ఉన్నారు.

ప్రాణాలను సైతం లెక్క చేయని వీరులు

యాదగిరిగుట్ట: దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దే వ్‌ల వర్ధంతి సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వారి చిత్రప టాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేర బోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు తదితరులున్నారు.

భగత్ సింగ్ వర్ధంతి

యాదగిరిగుట్ట రూరల్: భగత్‌సింగ్ వర్ధంతిని పుర స్కరించుకుని యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో అంబేద్కర్-భగత్‌సింగ్ సింగ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ కో కన్వీనర్లు సుంచు దేవయ్య, బేజాడి కుమార్, కొండం అశోక్ రెడ్డి, కొల్లూరి రాజయ్య, సుంచు బాలయ్య, బాబు, పెం టారెడ్డి, సిద్దులు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఆలేరురూరల్: ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం భగతిసింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భం గా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రప టాలకు డీవైఎఫ్ఐ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ, పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో గణేష్, బెజాడి కుమార్, వడ్డెమాన్ విప్లవ్, నవీన్, సురేష్, సహదేవ్, సోమయ్య, స్వామి, ఇక్కిరి శ్రీను, బీరయ్య, మురళి, లక్ష్మన్ సందీప్, ప్రసాద్, సురేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వ హించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, సీపీఐ మండల కార్య దర్శి జల్డి రాములు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్య దర్శి నయీం, మండల సహాయ కార్యదర్శి నాయ కులు మారుపాక వెంకటేష్ పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

రామన్నపేట: భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతిని శనివారం రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, ఈదులకంటి శివకుమార్, కన్నెబోయిన యాదయ్య, రాకేష్, నవీన్, విష్ణు, మల్లేష్, నరేందర్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మోత్కూరు: భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి నార మల్ల ప్రదీప్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ చిప్పలపల్లి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయ కుడు పొశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల క్రం మల్లేష్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్య క్షుడు బుషిపాక నరసింహ, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : స్వాతంత్య్ర పోరాట యోధుడు భగత్ సింగ్ వర్ధంతిని శనివారం చౌటుప్పల్ పట్టణ కేం ద్రంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంక టేశం, మున్సిపల్ కార్యదర్శి ఎండీ ఖయ్యూం మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాట ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిన భగత్‌సింగ్ చిన్నత నంలోనే ఉరికంబం ఎక్కారన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు దేప రాజు, నాయకులు ఎండీ ఖాసీం, యానాల రాజశేఖర్‌రెడ్డి, మొగుదాల గణేష్, బండారు నర్సింహ, తడక మోహన్, ఉష్కాగుల రమేష్ పాల్గొన్నారు.

విప్లవ యోధుల వర్ధంతి

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపు రంలో శనివారం విప్లవ యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్య దర్శి దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, పల్లె మల్లారెడ్డి, కొండూరి వెంకటేష్, ముత్యాల అం జయ్య, యాదగిరి, గాలయ్య తదితరులున్నారు.

బొమ్మలరామారం: మండలంలోని నాయకునితం డా పాఠశాలలో శనివారం స్వాతంత్ర సమరయో ధుడు భగత్‌సింగ్ వర్ధంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్యా రాజు, స్కూల్ హెడ్మాస్టర్ శిరీష, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దరావత్ జగన్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మం చాల మధు, జగన్, సాయి, అలీ పాల్గొన్నారు.

భారత రత్న ఇవ్వాలి

భువనగిరి: స్వాతంత్య్ర పోరాట యోధులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం భువనగిరిలోని స్టాన్‌ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్‌గురు, సుఖ్‌దేవ్, భగత్ సింగ్‌ల వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమం లో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు, పట్టణ ఉపాధ్యక్షుడు ఎండీ సేహాల్, శివానీ, భవ్య, కళాశాల ప్రిన్సిపాల్ అలీ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు



భువనగిరిటౌన్: భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి: భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు

సంక్షిప్త సమాచారం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రామన్నపేట: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం రామన్నపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ మల్లయ్య ప్రారం భించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, కళ్లెం అనంతరెడ్డి, బోగోజు గోవర్ధనాచారి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలు

ఆలేరురూరల్: గుండ్లగూడెం సీఎస్ఐ హైస్కూల్ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలు నిర్వ హించారు. క్రీడాపోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా స్పోర్ట్స్ అధికారి ధనుంజయ్ హాజరయ్యారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య మాట్లాడుతూ ఆదివారం కూడా పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

వలిగొండ: వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం ఆధ్వర్యంలో శనివారం దుప్పెల్లి క్రాస్ రోడ్డు వద్ద గల రైస్ మిల్లు, వేములకొండ క్రాస్ రోడ్ వద్ద గల ఇటుక బట్టీలు, ఆరూర్ లోని కోళ్ల ఫారంలోని కూలీలకు కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పించారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

చౌటుప్పల్: బీజేపీ మండల కమిటీని ఆ పార్టీ మం డల అధ్యక్షుడు చినుకని మల్లేష్ శనివారం ప్రకటిం చారు. ఉపాధ్యక్షుడిగా పులిగిళ్ల శ్రీనివాస్‌చారి, బోయ ఇందిర, కంది దాన్‌రెడ్డి, ఏశబోయిన కృష్ణ, పర్నె శ్రీనురెడ్డి, ప్రధానకార్యదర్శులుగా పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండు, కార్యదర్శులుగా కం దగట్ల వెంకట్‌రెడ్డి, బకనగారి ధన్‌రాజ్, చింతల ఎల్లే ష్, తాటి శ్రీను, దయ్యాల రామకృష్ణ, కోశాధికారిగా తేలుకుంట్ల శ్రీధర్ నియామకమయ్యారు. అదేవిధం గా కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడిగా మునగాల అమరేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ముత్యాలు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా అల్మాసిపేట గౌతం, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా కరంటోత్ భాస్క ర్, యువ మోర్చా అధ్యక్షుడిగా వంశీ, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా స్వప్న, ప్రధాన కార్యదర్శిగా నాగమణిలను నియమించారు.

పంట కోతల ప్రయోగంతో దిగుబడి అంచనా

మోత్కూరు: పంట కోతల ప్రయోగాల ద్వారా దిగు బడి అంచనా వేయవచ్చని డివిజనల్ ఉప గణాంక అధికారి అనిల్‌బాబు అన్నారు. శనివారం మండ లంలోని సదర్శాపురం గ్రామంలో వరిలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రణాళిక గణాంక అధికారి కృష్ణ, ఏఈఓ అశోక్, రైతులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం

బొమ్మలరామారం: రోటరీ క్లబ్ సేవలు ప్రశంస నీయమని సాయిధామం పీఠాధిపతి రామానందప్ర భూజీ అన్నారు. శనివారం బొమ్మలరామారం మం డలంలోని పెద్దపర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిధామం ఆశ్రమంలో పేద మహిళలకు యాద గిరిగుట్ట రోటరీక్లబ్ ప్రతినిధులు రెండు కుట్టు మిషన్లు అందజేశారు. న్యూ క్లబ్ ఎక్స్‌టెన్సన్ జోన్ –2 చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సహకారంతో నిర్వ హించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వెం కటేష్, జ్ఞాన ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయుల వేషధారణలో చిన్నారులు

గుండాల: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం లోని అంగన్‌వాడీ– 2 సెంటర్‌లో శనివారం స్వప రిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరీ, ఏఎన్ఎం పర్వీన్, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.

హోలి వేడుకలు



హోలి వేడుకల్లో చిన్నారులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో శనివారం హోలి వేడుకలు నిర్వ హించారు. కార్యక్రమంలో విద్యాలయం కరస్పాం డెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపాల్ అయిలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.